వక్ఫ్‌బోర్డు చట్ట సవరణతో

పేద ముస్లింలకు లబ్ధి

● దఫాలుగా జరిగే ఎన్నికలతో అభివృద్ధికి ఆటంకం

● మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ 7

ముగిసిన అన్వేషణ

● ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనకు 63 రోజులు


● గల్లంతైన ఎనిమిది మందిలో లభించని ఆరుగురి ఆచూకీ

● పూర్తయిన శిథిలాల తొలగింపు పనులు

● సహాయక చర్యలకు మూడు నెలల విరామం

● టెక్నికల్ కమిటీ నివేదిక తర్వాతే నిర్ణయం

● వెనుదిరిగిన సహాయక బృందాలు



ఎస్ఎల్‌బీసీ సొరంగం

దోమలపెంట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ(ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో ప్రమాదం జరిగి శుక్రవారానికి సరిగ్గా 63 రోజులైంది. ఫిబ్రవరి 22న టన్నెల్‌లోని 13.950 కిలోమీటర్ దగ్గర టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం)తో సొరంగం తవ్వుతున్న క్రమంలో పైకప్పు శిథిలాలు కూలిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలు బయల్పడ్డాయి. మిగతా ఆరుగురు కార్మికుల ఆచూకీ కోసం వివిధ రకాలుగా అన్వేషణ చేసిన రెస్క్యూ బృందాలు.. వారి గురించి తెలియకపోవడంతో సోదాలకు ముగింపు పలికాయి.

స్వస్థలాలకు బయల్దేరిన బృందాలు

సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ బృందాల నుంచి సింగరేణి, హైడ్రా, ఎడీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్స్ సిబ్బంది శుక్రవారం వారి స్వస్థలాలకు బయలుదేరారు. ఎస్‌డీఆర్ఎఫ్, రైల్వే, తదితర సంస్థల సిబ్బంది ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.

రెండుగా విరిగి పోయిన టీబీఎం

తవ్వకం చేపడుతున్న క్రమంలో ఫిబ్రవరి 22న మొదటి షిఫ్ట్‌లో జేపీ, ర్యాబిన్స్ కంపెనీలకు చెందిన 52 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. సుమారు 14వ కిలో మీటర్ దగ్గర టీబీఎం సొరంగాన్ని తవ్వుతుండగా కొద్దిసేపటికే శిథిలాలు, సొరంగం పైకప్పునకు అమర్చే సిమెంట్ సెగ్మెంట్ బ్లాకులు కూలిపడ్డాయి. 120 మీటర్ల పొడవుతో పటిష్టంగా ఉండే టీబీఎం శిథిలాల ధాటికి రెండు భాగాలుగా విరిగి

(మిగతా 6లో..)



సహాయక చర్యలు ముగియడంతో సొరంగం నుంచి లోకో ట్రైన్‌లో బయటికి తెచ్చిన ఆక్సిజన్ సిలిండర్లు

● **టన్నుల కొద్దీ శిథిలాల తరలింపు**

ప్రమాదంలో టీబీఎం విడి భాగాలతో పాటు, డీవాటరింగ్ పైపులు, కన్వేయర్ బెల్ట్ వ్యవస్థ, సెగ్మెంట్ బ్లాకుల లిఫ్టింగ్ క్రేన్ ప్లాట్ ఫాం, టీబీఎం మిషన్, ట్రాన్స్‌ఫార్మర్లు, కంప్రెషర్స్ లోకోట్రైన్, లోకో ట్రాలీలు తదితర వ్యవస్థ అంతా విరిగిపోయి, శిథిలాల కింద కూరుకుపోయింది. వాటన్నింటినీ రెస్క్యూ బృందాలు ప్లాస్మా, థర్మల్, గ్యాస్ కట్టర్లను ఉపయోగించి కత్తిరించి బయటకు తీశారు. కూలిపడిన పెద్ద పెద్ద బండరాళ్లను, బురద మట్టిని లోకోట్రైన్, కన్వేయర్ బెల్ట్‌పై వెనక్కు తీసుకొచ్చారు. తవ్వేకొద్ది వెలువడిన వందల టన్నుల కొద్దీ శిథిలాలను బయటకు తెచ్చారు.

● **ఆరుగురు సస్పెన్షన్**

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ నేతృత్వంలో సహాయక బృందాలు నెల రోజుల పాటు పని చేశాయి. మార్చి 24 సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం ఆధ్వర్యంలో సమీక్ష చేశాక, శిథిలాల తొలగింపు పనుల్లో వేగం పెంచేందుకు ఎస్ఎల్‌బీసీకి ప్రత్యేకాధికారిగా శివశంకర్ లోతేటిని నియమించింది. ఈనెల 18 వరకు శిథిలాల తొలగింపు పూర్తి చేయాలని ప్రభుత్వం గడువును విధించింది. అనుకున్న విధంగానే సహాయక పనులు నెల రోజులు కొనసాగించి, పూర్తి చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సొరంగంలో ఉన్న భయానక పరిస్థితిని చూసి విధులు నిర్వర్తించేందుకు నిరాకరించడంతో ఆరుగురిని ఎస్‌డీఆర్ఎఫ్ ఆర్‌సీవో సస్పెండ్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వారిని ఇంకా విధుల్లో చేర్చుకోలేదని సమాచారం.

తప్పుచేస్తే చర్యలు

● ఓపెన్ స్కూల్ పరీక్షల్లో కాపీయింగ్‌పై తనిఖీలు

● విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తాం

● 'ఆంధ్రజ్యోతి'తో డీఈవో ప్రవీణ్‌కుమార్



ఆంధ్రజ్యోతితో మాట్లాడుతున్న డీఈవో ప్రవీణ్‌కుమార్

ఫటా.. ఫట్...

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ పరీక్షల్లో కొందరు సీఎస్, డీవోలు, ఇన్విజిలేటర్లు పరీక్ష కేంద్రాల్లో డబ్బులు వసూలు చేస్తున్న ఘటనను సీరియస్‌గా తీసుకున్నట్లు డీఈవో ప్రవీణ్‌కుమార్ చెప్పారు. పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి, తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఓపెన్ స్కూల్ పరీక్షల్లో జరుగుతున్న కాపీయింగ్‌పై దృష్టి పెట్టారా?

ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షల్లో కాపీయింగ్ జరుగుతోందని 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశాం. కాపీయింగ్‌ను ప్రోత్సహించొద్దని సీఎస్, డీవోలను హెచ్చరించాం. కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఓ అభ్యర్థిని డీబార్ చేయాలని ఆదేశించాం.

స్పాట్ పాయింట్లు దుర్వినియోగం చేసిన టీచర్లపై చర్యలు తీసుకుంటారా?

ఈ విషయంలో ఇప్పటికే తొమ్మిది మంది జీహెచ్ఎంలకు ఆర్‌జేడీ నుంచి రెండోసారి నోటీసులు వచ్చాయి. వాటిని సంబంధిత హెచ్ఎంలకు పంపించాం. జిల్లాలో మరో ఏడుగురు ఎస్‌జీటీలు కూడా స్పౌజ్ పాయింట్స్ దుర్వినియోగం చేసినట్లు అప్పట్లో నోటీసులు ఇచ్చారు. అపైల్‌ను పరిశీలిస్తున్నాం.

వేసవిలో టీచర్లకు ఏవైనా శిక్షణలు ఇస్తారా?

వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు పాఠశాల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. డీఆర్‌పీలకు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీలకు శిక్షణ ఇస్తాం.

విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నారా?

విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరాల కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా నవాబ్‌పేట, అడ్డాకుల, జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లో డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నాం.

కేజీబీవీ జీసీడీవో పోస్టులో కొత్తవారిని నియమిస్తారా?

ఇప్పటి వరకు డిప్యుటేషన్‌పై పని చేసిన జీసీడీఈవో ఇన్‌చార్జిగా కొనసాగారు. ఈ నెల 23తో డిప్యుటేషన్ గడువు ముగిసింది. ఆమెను విధుల నుంచి పంపించాం. కొత్త వారిని తీసుకుంటాం. మూడు దరఖాస్తులు వచ్చాయి.



పేట యార్డుకు పోటెత్తిన ధాన్యం

● రెండు రోజుల్లో 15 వేల బస్తాలు 7

కేసీఆర్ కోసం జనం ఎదురుచూస్తున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

● మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ కోసం జనం ఎదురు చూస్తున్నారని, రాష్ట్రంలో కేసీఆర్ పాలన మళ్లీ ఎప్పుడెప్పుడు రాబోతుందా? అన్న ఆతృత ప్రజల్లో కనిపిస్తుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. అందుకే ఈనెల 27న వరంగల్‌లో జరిగే సభకు అధిక సంఖ్యలో జనం తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. శుక్రవారం పాలమూరు నగరంలోని పార్టీ కార్యాలయంలో వరంగల్ సభ సన్నాహక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు వి శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. వరంగల్ సభ ద్వారా కేసీఆర్‌ను చూసేందుకు ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తుందన్నారు. వరంగల్ మనకు దూరంగా ఉన్నందున జిల్లా నుంచి 2 నుంచి 3 వేల మందిని మాత్రమే తేవాలని చెప్పారని, అయితే ప్రతీ గ్రామం నుంచి వంద మందిమి వస్తామని జనం చెబుతున్నారన్నారు. కాంగ్రెస్‌ను గద్దెదించి కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్న కసి ప్రజల్లో కనిపిస్తుందన్నారు. 2014కు ముందున్న పరిస్థితులు రాష్ట్రంలో మళ్లీ కనిపిస్తున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేవని, గోనె సంచుల కొరత ఉన్నదని రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా చేస్తామన్నారు. జమ్మూకశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాల్పుల్లో మరణించిన వారికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్‌గౌడ్, గంజి ఎంకన్న, కోరమోని నర్సింహులు వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలు ఖరారు

● నారాయణపేట జిల్లాలో వచ్చే వానాకాలంలో 4,35,000 ఎకరాల్లో పంటల సాగు

● అంచనా వేసిన వ్యవసాయ శాఖ అధికారులు

● తగ్గుతున్న కంది, పెరుగుతున్న పత్తి పంటలు



నారాయణపేటలో సాగు చేసిన పత్తి పంట(ఫైల్)

నారాయణపేట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): రాబోయే వానాకాలం సాగుకోసం నారాయణపేట జిల్లా వ్యవసాయశాఖ కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేసింది. 4,35,000 ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా వేశారు. ఈ మేరకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో సంగంబండ, భూత్పూర్ రిజార్వయర్‌లతో పాటు కృష్ణా నది పరివాహక ప్రాంతం, చెరువులు, బోర్ల కింద వివిధ పంటలు సాగు చెయ్యనున్నారు. జిల్లాలో 4,59,000 ఎకరాల భూమి ఉండగా, 4,36,300 ఎకరాలను సాగు చేస్తున్నారు. ప్రధానంగా వరి, పత్తి, కంది పంటలు వేస్తున్నారు. ఏటా కంది సాగు తగ్గుతుండగా, పత్తి సాగు పెరుగుతోంది.

పంటల సాగు.. అవసరమైన విత్తనాల వివరాలు

పంట	సాగు అంచనా ఎకరాల్లో..	విత్తనాలు క్వింటాళ్లలో..
వరి	1,75,000	43,000
పత్తి	1,80,000	5,40,000 ప్యాకెట్లు (ఒక్కోటి 450 గ్రాములు)
కంది	70,000	2,800
జొన్నలు	5,000	150
పెసర	5,000	300
మినుములు	300	18
ఇతరాలు	1000	-

అవసరమైన ఎరువులు.. అందుబాటులో ఉన్నవి(మెట్రిక్ టన్నుల్లో..)

ఎరువు	అవసరమైనవి	అందుబాటులో ఉన్నవి
యూరియా	14,000	12,000
డీఏపీ	8,000	7,000
కాంప్లెక్స్	14,000	14,000
ఏంఓపీ	1,000	
ఎస్ఎస్‌పీ	1,000	

అందుబాటులో విత్తనాలు, ఎరువులు


వానాకాలానికి విత్తనాలు, ఎరువులు రైతులకు ముందే అందుబాటులో ఉంచాం. లైసెన్స్ ఉన్న డీలర్లతోనే విత్తనాలు కొనాలి. లూజు విత్తనాలను కొనొద్దు. రైతు పేరుతో రశీదు తప్పని సరిగా తీసుకోవాలి.

- జాన్ సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి, నారాయణపేట

ఉగ్ర భానుడు

● రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

● మల్దకల్‌లో 44.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత



వనపర్తి/నారాయణపేట/గద్వాల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పగటివేళ ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుండే సూర్యుడు భగ్గుమంటున్నాడు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఎండలు కొనసాగుతున్నాయి. నాలుగు రోజులుగా తీవ్రమైన ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం మల్దకల్‌లో 44.9 డిగ్రీలు నమోదు కాగా కేటీదొడ్డిలో 42.7, ధరూర్‌లో 42.6, గట్టులో 42.3, రాజోలిలో 42.1, గద్వాలలో 42, అలంపూర్‌లో 41.8,అయిజలో 41.7, ఇటిక్యాలలో 41.6, వడ్డేపల్లిలో41.1, ఉండవెల్లిలో 40.6, మానవపాడులో 40.2 డిగ్రీలుగా నమోదయ్యాయి. వనపర్తి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో మినహా అన్ని మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లాలో అత్యధికంగా పెబ్బేరు, కొత్తకోట, అమరచింత మండలాల్లో 42.4 డిగ్రీలు నమోదైంది. చిన్నంబావి, పెద్దమందడి లలో 42.3, ఆత్మకూరు 42.1, వనపర్తి 41.7, మదనాపూర్ 41.5, శ్రీరంగాపూర్ 41.1, ఘణపూర్ 41.0, పాన్‌గల్ 40.8, వీపనగండ్ల 40.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అత్యల్పంగా రేవల్లిలో 25.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మహబూబ్‌నగర్ జిల్లాలో గరిష్ఠం 41.0, కనిష్ఠం 29.1, నారాయణపేట జిల్లాలో గరిష్ఠంగా 39 డిగ్రీలు, కనిష్ఠంగా 28 డిగ్రీల ఉష్ణోగత నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో గరిష్ఠం 38 డిగ్రీలు, కనిష్ఠం 26 డిగ్రీలు నమోదైంది.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259

నాగర్‌కర్నూల్ : 9985410905

వనపర్తి : 9985403242

గద్వాల : 9985403238

నారాయణపేట : 9985411463

మరిన్ని వివరాలకు సంప్రదించండి

9985411365

ఎస్‌జీటీలపై చర్యలకు రంగం సిద్ధం

● వారికి మరో మారు నోటీసులు 7

● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

అత్యాచారం కేసులో యువకుడి రిమాండ్ 7

పరీక్ష కేంద్రాల తనిఖీ

● ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ ఎగ్జామ్‌లో చూచిరాతలపై డీఈవో ఆగ్రహం

● అందుకోసం డబ్బుల వసూలుపై ఆరా

● చర్యలు తప్పవని హెచ్చరిక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో కాపీయింగ్‌ను ప్రోత్సహించడానికి వసూళ్ల పర్వానికి తెర లేపడంతో 'ఓపెన్‌గానే' అన్న శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.ప్రవీణ్ కుమార్ జిల్లా కేంద్రంతో పాటు జడ్చర్లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి సీఎస్, డీవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షల్లో చూచిరాతలు ప్రోత్సహించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ప్రశ్నించారు. అలా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై వివరణ ఇవ్వాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్‌ను ఆదేశించారు.

రైతులను మోసగిస్తే క్రిమినల్ కేసులు 7

● వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కేవీఎన్ రెడ్డి

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర-390007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మే 06, 2025న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆసిఫాబాద్	
230762000365	[illegible]
శాఖ పేరు: బోధన్	
376962006971	[illegible]
శాఖ పేరు: ధారూర్	
220362001100	అనుగంటి రాజిరెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- ప్రగతి నగర్ II	
457262000023	ఎం [illegible]
శాఖ పేరు: హైదరాబాద్- డా.ఎ.ఎస్.రావు నగర్	
024457000073	జావిల్లి శివనాగేశ్వరరావు
శాఖ పేరు: హైదరాబాద్- ఈస్ట్ మారేడ్‌పల్లి	
111862001708	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
333357000018	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- కాపూర హిల్స్	
112062003494	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్- కూకట్‌పల్లి	
631262037408	కార్తికేయ కుమార్ కె
శాఖ పేరు: జగిత్యాల	
280862001573	పోతరాజు రాజలింగం
280862004574	ఎం గంగాధర్
శాఖ పేరు: కోదాడ- తెలంగాణ	
363362004864	నాగమణి పింగళి
శాఖ పేరు: కొల్లాపూర్	
222062001043	శ్రీ రమేష్
222062001191	సీతారాం నాయక్
శాఖ పేరు: కూకట్‌పల్లి- వివేకానందనగర్	
180662003525	జె దుర్గారావు
180662003534	జె దుర్గారావు
శాఖ పేరు: [illegible]	
762162000418	[illegible]
శాఖ పేరు: మహబూబాబాద్	
750162003964	నాగోర్తి అరుణ

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: మేడ్చల్	
279862001627	[illegible]
శాఖ పేరు: నిర్మల్	
153362013327	గుణవతి విక్రమ్ రాజు
153362014236	[illegible]
153362014244	[illegible]
153362014303	[illegible]
153362014538	[illegible]
శాఖ పేరు: సిద్దిపేట	
069157000082	[illegible]
శాఖ పేరు: [illegible]	
221262001232	[illegible]
శాఖ పేరు: [illegible]	
222562000188	ముదావత్ శాంతమ్మ
శాఖ పేరు: వికారాబాద్	
395862001970	[illegible]
395862002397	ఎండి మహమూద్ పాషా
395862002900	ఎండి మహమూద్ పాషా

తేది: 26.04.2025

ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, మహబూబాబాద్, నిర్మల్, కొమురం భీమ్(ఆసిఫాబాద్), మెదక్, సిద్దిపేట, హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నారాయణపేట్, సూర్యాపేట్, వికారాబాద్

సం/- అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఆర్థిక భరోసాతో మహిళలకు భద్రత

» వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్



విద్యార్థినులను సన్మానిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక భరోసాతో మహిళలకు భద్రత లభిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు భరోసా కేంద్రం అండగా నిలుస్తోందన్నారు. రూ. 5 వేల నుంచి రూ. 20 వేల వరకు తక్షణ పరిహారం అందిస్తోందన్నారు. ఆ డబ్బును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉన్నత విద్యాభ్యాసం చేసి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఎదిగి, మహిళా సాధికారతలో భాగం కావాలన్నారు. వైద్య, న్యాయ, మానసిక భరోసా సేవలను పోలీసు శాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఒకే గొడుగు కిందకి తీసుకొచ్చి బాధితులను ఆదుకుంటోందన్నారు. బాధితులు ఆర్థికంగా ఎదిగేలా స్వశక్తితో జీవించేలా సహాయ సహకారాలను అందిస్తోందన్నారు. ఆర్థిక సహాయంతో మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు ఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, ఏహెచ్‌టీయూ ఎస్‌ఐ అంజద్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శిరీష, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసంపూర్తిగా బీటీ రోడ్డు

» కంకరవేసి వదిలేయడంతో ఇబ్బందులు
» దుమ్ముతో ప్రయాణికుల ఇక్కట్లు
» బిల్లులు రాకపోవడంతో నిలిచిన పనులు



వేముల వద్ద రోడ్డుపై వేసిన కంకర

మూసాపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 44వ జాతీయ రహదారి నుంచి రాయచూరు రోడ్డు వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులు ఏళ్ల నుంచి అసంపూర్తిగా వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు మొత్తం 17.3 కిలోమీటర్ల దూరానికి రూ. 17కోట్లు 2017లో మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ అక్కడక్కడ ఐదు కిలోమిటర్లు రోడ్డు ఎనులు చేసి బిల్లులు రావడం లేదని వదిలేశారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధితశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని స్థానికులు చెబుతున్నారు.

కంకరమయమైన రోడ్డు

కొన్ని చోట్ల కిలోమీటర్ల వరకు కంకరపోసి వదిలేయడంతో వేసవిలో దుమ్ము విపరీతంగా వచ్చి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేముల రోడ్డు కంపెనీ దాటిన తర్వాత, వేముల బస్టాండ్ నుంచి గ్రామ శివారు వరకు కంకర వేసి వదిలేశారు. లక్ష్మీపల్లి, అజిలాపూర్, చౌదర్‌పల్లి శివారులో కూడా రోడ్డు అనేక చోట్ల లోతైన గుంతలు పడ్డాయి. గతంలో ఈ మార్గం గుండా ఆర్టీసీ బస్సు నడిచేదని, రోడ్డు బాగాలేకపోవడంతో అప్పట్లో రద్దు చేశారు.

నియోజకవర్గ కేంద్రానికి ప్రధాన రోడ్డు

ఈ రోడ్డు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి వెళ్లేందుకు అతి ప్రధానమైనది. నిత్యం వందలాది వాహనదారులు, అధికారులు రాకపోకలు చేస్తుంటారు. అత్యవసర వేళల్లో వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



వేముల బస్టాండ్ సమీపంలో అధ్వానంగా రోడ్డు

గతం కంటే మెరుగు

» ఇంటర్ ఫలితాల్లో జోగుళాంబ గద్వాల జిల్లా ముందడుగు
» గత ఏడాది రాష్ట్రంలో 23వ స్థానం, ఈ ఏడాది 20వ స్థానం



గద్వాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష రాసేందుకు వెళ్తున్న ఇంటర్ విద్యార్థులు (ఫైల్)

గద్వాల సర్కిల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక తరగతుల నిర్వహణ, అధ్యాపకుల కృషి. వెరసి జోగుళాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ముందడుగు వేసింది. గత ఏడాది కన్నా కొంత మెరుగైన స్థానానికి చేరుకున్నది. గత ఏడాది ఇంటర్ ఫలితాల్లో జిల్లా 63 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 23వ స్థానంతో జరిపెట్టుకున్నది. ఈ ఏడాది 68 శాతం (+5 శాతం) ఉత్తీర్ణత సాధించి, మూడు స్థానాలు పైకి ఎగబాకి 20వ స్థానంలో నిలిచింది. గత ఏడాది ఫస్టియర్ ఫలితాల్లో 53 శాతం ఉత్తీర్ణతతో, రాష్ట్ర స్థాయిలో 21 స్థానంలో ఉన్న జిల్లా, ప్రస్తుత ఫలితాల్లోనూ అదే స్థానంలో ఉన్నా, 57 శాతం (+4 శాతం) మెరుగైన ఉత్తీర్ణత సాధించింది. గత నాలుగు విద్యా సంవత్సరాల్లో ప్రథమ సంవత్సరం ఫలితాలు అటూ ఇటూ నమోదవుతున్నా, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మెరుగుదల సాధిస్తోంది. గత నాలుగేళ్లలో వరుసగా 60, 60, 63, 68 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. రాష్ట్ర స్థాయి స్థానంలోనూ వరుసగా 28, 27, 23, 20 స్థానాల్లో నిలిచింది.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ...

ఇంటర్ పరీక్షల్లో మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు తమ అత్యుత్తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో చాటారు. గద్వాలలోని తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ బాలికల విద్యాలయంలో సెకండియర్ విద్యార్థిని ముస్కాన్ బేగం 994 మార్కులో రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచి జోగులాంబ గద్వాల జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చింది. అదే విధంగా గద్వాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని సంధ్య ఎంపీసీ విభాగంలో సంధ్య 991 మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాల విద్యా బోధనలో ఎలా ఉంటుందో రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభతో నిరూపించింది. జనరల్ ఫస్టియర్ పరీక్షలకు 3,260 మంది విద్యార్థులు హాజరవగా 1,864 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ జనరల్ సెకండియర్ పరీక్షలకు 2,963 మంది విద్యార్థులు హాజరవగా 2017 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

నాలుగేళ్ల ఫలితాలు ఇలా...

విద్యా సంవత్సరం	ఫస్టియర్ శాతం	రాష్ట్ర స్థానం	సెకండియర్ శాతం	రాష్ట్ర స్థానం
2021-22	55	27	60	28
2022-23	48	29	60	27
2023-24	53	21	63	23
2024-25	57	21	68	20

మెరుగైన స్థానం కొరకు మరింత కృషి

ఈ ఏడాది వెలువడిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో కాస్తా మెరుగైన ఫలితాలు వచ్చాయి. వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తాం. ఇంటర్ బోర్డు గైడ్ లైన్స్ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్గించాం. అధ్యాపకులు సైతం చొరవ తీసుకొని మెరుగైన బోధన చేయడం వల్లే ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో జిల్లా 23 నుంచి 20 స్థానానికి చేరింది. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులు మొదటి సారి 99 శాతం మార్కులు సాధించడం అభినందనీయం. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతాం.

\- హృదయరాజు, డీఐఈవో, గద్వాల

ముగిసిన అన్వేషణ



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ముందు భాగం

(5వ పేజీ తరువాయి)

పోయింది. సెగ్మెంట్ బ్లాక్స్ లిఫ్టింగ్ క్రేన్, డీ వాటరింగ్ పైపులు, టీబీఎం మిషన్ ప్లాట్ ఫాం, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, వెంటిలేషన్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. 12వ కిలోమీటర్ వరకు బురద మట్టి చేరుకున్నది. లోకోట్రైన్ ట్రాక్ పూర్తిగా బురదలో కూరుకుపోయింది. అతికష్టం మీద రెస్క్యూ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకున్నారు. అప్పటికే శిథిలాల కింద 8 మంది కార్మికులు చిక్కుకున్నారు. వారి ఆచూకీని గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశవిదేశాలకు చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, అన్వేషించినా కార్మికుల ఆచూకీ లభించలేదు. మార్చి 9న టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్, మార్చి 25న ప్రాజెక్టు ఇంజనీర్ మనోజ్ కుమార్ మృతదేహాలను కేరళకు చెందిన క్యాడవర్ డాగ్స్ సహాయంతో వెలికితీశారు. డీ1 ప్రాంతం నుంచి ముందుకు టీబీఎం మిషన్ చిక్కుకున్న ప్రాంతాన్ని అత్యంత ప్రమాదకరంగా పరిగణించి, 43 మీటర్లు మినహా మిగిలిన ఏరియాలో శిథిలాలను రెస్క్యూ బృందాలు పూర్తిగా తొలగించాయి.



టన్నెల్‌లోని షీర్ జోన్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సైంటిస్ట్ మైతాని

సొరంగంలో పేరుకుపోయిన బురద మట్టిని వడగట్టినా ఎక్కడ కూడా మిగతా ఆరుగురు కార్మికుల ఆనవాళ్లు కన్పించలేదు.

సహాయక చర్యల్లో పాల్గొన్న శాఖలు...

ప్రమాదం జరిగిన నాటి నుంచి దేశ వ్యాప్తంగా ఉన్న రెస్క్యూ బృందాలు, సంస్థలు చిక్కుకుపోయిన కార్మికులను వెనక్కి తీసే ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌జీఆర్ఐ, ఎన్ఆర్ఎస్, ఎన్‌సీఎస్, ఎన్‌హెచ్‌ఐడీసీఎల్, ఆర్మీ, నేవీ, జీఎస్ఐ, జీఎస్ఐ, హైడ్రా సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే, హైడ్రా, ట్రాన్స్‌కో, రెవెన్యూ, పంచాయతీరాజ్, జెపీ కంపెనీ తదితర సంస్థలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. వాటితో పాటు స్నీపర్ డాగ్స్, క్యాడవర్ డాగ్స్, ర్యాట్‌హోల్ మైనర్స్‌ను రప్పించి సోదాలు చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను బయటకు తీసేందుకు మొదట 800 మంది నుంచి సహాయక సిబ్బంది పాల్గొనగా, శిథిలాల తొలగింపు పనులు చివరి దశకు చేరే వరకు 200 మంది పాల్గొన్నారు. ఇద్దరు కార్మికుల ఆచూకీ లభించగా, మిగిలిన ఆరుగురు కార్మికుల ఆచూకీ ప్రశ్నార్థకంగా మారింది. షీర్ జోన్‌లో తవ్వకాలు జరిపితే తప్ప వారిని గుర్తించడం సాధ్యంకాదు. ప్రస్తుతానికి శిథిలాలతో నిండుకున్న 43 మీటర్ల ప్రాంతాన్ని తవ్వేందుకు ప్రభుత్వం కొంతకాలం వాయిదా వేసింది. సహాయక చర్యలు ముగియడంతో టన్నెల్ నుంచి ఎక్స్‌కవేటర్లు, గ్యాస్ సిలిండర్లను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకొచ్చారు. సొరంగం పనులు ముందుకు కొనసాగించేందుకు మరేదైనా కొత్త విధానం అమలు చేసేందుకు ఇటీవల వేసిన 12 మంది సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ బృందం సమాలోచన తరువాత ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి పనులు ముందుకు సాగనున్నాయి.

షీర్ జోన్‌ను పరిశీలించిన ఎన్ఐఆర్ఎం చీఫ్ సైంటిస్ట్ మైతాని

టన్నెల్ షీర్ జోన్‌ను ఎన్ఐఆర్ఎం చీఫ్ సైంటిస్ట్ మైతాని శుక్రవారం పరిశీలించారు. ఇక ముందు సొరంగం పనులు కొనసాగించేందుకు, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా, అనుకూల వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఆయన రెస్క్యూ బృందాలతో అధికారులతో కలిసి పరిశీలన చేశారు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన 12 మంది టెన్నికల్ బృందంలో మైతాని ఒకరు. ఇన్‌లెట్ వైపు టీబీఎం బేరింగులు పాడై అక్కడా పనులు కొనసాగడం లేదు. శనివారం అక్కడ పరిశీలించి, టెక్నికల్ కమిటీకి రిపోర్టు ఇవ్వనున్నారు.



టన్నెల్‌లోంచి బయటికి తీసుకొచ్చిన ఎక్స్‌కవేటర్

అగ్రహారం తండాలో ఖాళీ బిందెలతో నిరసన



ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న తండా వాసులు

చారకొండ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో ని అగ్రహారం తండాలో వారం రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో శుక్రవారం తండా వాసులు ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. తండా వాసులు మాట్లాడుతూ వారం రోజులుగా తండాలో మిషన్ భగీరథ నీరు లేకపోవడంతో సమీపంలోని వ్యవసాయ పొలాల్లోని బోర్ల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయకూడదని గతంలో ఎన్నోసార్లు పంచాయతీ కార్యదర్శికి, మిషన్ భగీరథ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి ఎద్దడి తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

అగ్రహారంతండాలో నెలకొన్న తాగునీటి ఎద్దడిపై అధికారులు స్పందించారు. ఎంపీడీవో ఇసాక్ హుసేన్, ఎంపీవో వెంకటేష్, ఆర్‌డ బ్ల్యూఎస్ ఏఈ రితీష్ అన్నారు. లీకేజీ అయిన మిషన్ భగీరథ పైపులకు మరమ్మతులు చేశారు. తండాకు తాగునీరు సరఫరా చేశారు. దీంతో తండా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ



భూనీడులో మురుగునీరు ముందుకు సాగకుండా కాలువలో మొలచిన పిచ్చిమొక్కలు

కొత్తపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కొత్తపల్లితో పాటు, నిడ్జింత, భూనీడు, గోర్లొనిబాయి మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ డ్రైనేజీ కాలువల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేకపోవడం, కాలనీల్లో రోడ్లపై మురుగునీరు ప్రవహించడం వల్ల దోమల వల్ల ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సి వస్తుందోనని ఆయా కాలనీల్లో నివసించే ప్రజలు బిక్కుబిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు. ఇళ్ల ముందు కాలువలు ఉన్నపటికి తమ తలరాతలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండడంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతామోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిండి అక్కడే ఆగడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు మురుగునీటి మధ్యన సహజీవనం సాగిస్తున్నారు. అధికారులు డ్రైనేజీ కాలువలు లేని చోట కాలువలు ఏర్పాటు చేసి ఇలాంటి వాటిపై దృష్టి సారించి వచ్చే వర్షాకాలంలోపు రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చూడాలని కోరుతున్నారు. అదేవిధంగా మురుగుకాలువల్లో డ్రైనేజీ తీసి నీరు ముందుకు సాగేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



కొత్తపల్లి మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలు లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

అంగన్‌వాడీలకు అవార్డులు

» పని తీరును బట్టి గ్రేడింగ్

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా వాటి పనితీరును బట్టి గ్రేడింగ్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తోంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇటీవల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ అంశంపై మాట్లాడారు. గ్రేడింగ్ ఆధారంగా అంగన్‌వాడీ కేంద్రాలకు అవార్డులను ప్రకటిస్తామని వెల్లడించారు. దీంతో కేంద్రాల పనితీరు మెరుగుపడటమే కాకుండా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.



పద్మావతి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు

జిల్లాలో 1185 కేంద్రాలు

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 1,185 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటి పరిధిలో 3,567 మంది బాలింతలు, 4,501 మంది గర్భిణులు, 0-2 సంవత్సరాల లోపు పిల్లలు 3,500 మంది, 7 నెలల నుంచి 3 సంవత్సరాలలోపు పిల్లలు 28,375 మంది, 3-6 సంవత్సరాలోపు పిల్లలు 22,991 మంది ఉన్నారు. అంగన్‌వాడీల్లో వసతులు, లబ్ధిదారులకు అందిస్తున్న సేవల ఆధారంగా కేంద్రాలకు గ్రేడింగ్ ఇవ్వనున్నారు. అలాగే బోధనా సామర్థ్యం, అభ్యసన సామగ్రిపై అవగాహన ఆధారంగా టీచర్లకు ఏ ప్లస్, ఏ, బీ, సీ, గ్రేడ్లు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. గ్రేడ్ల ఆధారంగానే అంగన్‌వాడీ కేంద్రాలకు అవార్డులు ఇవ్వనున్నారు. తక్కువ గ్రేడ్ పొందిన టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి పని తీరును మెరుగపరుచనున్నారు.

వసతుల సంగతేంటి?

అంగన్‌వాడీ కేంద్రాల పని తీరును బట్టి గ్రేడ్లు కేటాయించి అవార్డులు ఇవ్వడం బాగానే ఉన్నా, వసతుల కల్పనపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సమస్యలున్నాయి. కేంద్రాలకు ప్రభుత్వం చెల్లించే అద్దె తక్కువగా ఉండడం, కనీస సౌకర్యాలు లేక పోవడం సమస్యగా ఉంది. ముందుగా సమస్యలను గు ర్తించి వాటిని పరిష్కరించాలని, అవసరమైన వసతులు కల్పించాలన్న సూచనలు వస్తున్నాయి. ప్రజలు సూచి స్తున్నారు.

ఆదేశాలు రాలేదు

అంగన్‌వాడీలకు గ్రేడింగ్‌లు, అవార్డులపై ఇటీవల జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. దీనికి సంబంధించిన విధి విధానాలపై మాకు ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలూ రాలేదు. త్వరలో వచ్చే అవకాశం మాత్రం ఉన్నాయి. గ్రేడింగ్ విధానం అమలు చేస్తే అంగన్‌వాడీ కేంద్రాలు మరింత బలోపేతం అవుతాయి.

\- జరీనాబేగం, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి

ఇసుక టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత

జడ్చర్ల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు. జడ్చర్ల మండలంంలోని కుర్వగడ్డపల్లి సమీపంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను, ఉదండాపూర్ సమీపంలో ఫిల్టర్ ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నారు.

చిన్నారి మృతిపై కేసు

అమరచింత, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద స్థితిలో చిన్నారి మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కురువ వీధికి చెందిన వంశీ, గాయత్రి దంపతులకు అద్విక (18 నెలలు), మణి సాత్విక్ (3) ఇద్దరు సంతానం ఉన్నారు. వారిద్దరూ కాలనీలో ఆడుకుంటుండగా, చిన్నారి అనుమానాస్పదంగా మృతి చెందింది. ఓ బాటిల్‌లోని ద్రవాన్ని తాగి చిన్నారి మృతి చెందినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సురేశ్ శుక్రవారం కాలనీకి వెళ్లి చిన్నారి ఆడుకున్న ప్రదేశాన్ని, కాలనీ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారి మృతిపై దర్యాప్తును వేగవంతం చేసినట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం, కేసు నమోదు

మిడ్జిల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలంలోని పస్పుల గ్రామానికి చెందిన ఇస్తారయ్య అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇస్తారయ్య ఈ నెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం ఆయన కుమార్తె నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

క్రైం కార్నర్

శతాధిక వృద్ధురాలి మృతి


షకీనాబీ (ఫైల్)


అమరచింత, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, అమరచింతకు చెందిన శతాధిక వృద్ధురాలు షకీనాబీ (102) శుక్రవారం మృతి చెందారు. పట్టణంలోని ఒకటో వార్డులో నివసించే ఆమెకు ఆరుగురు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారు. గత పదేళ్లలో భర్త, ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు చనిపోయారు. ప్రస్తుతం మనుమరాళ్లు, మనుమలు, ముని మనుమలు, మనుమరాళ్లు కలిసి మొత్తంగా 100 మంది కుటుంబ సభ్యులున్నారు. వయసు 100 సంవత్సరాలు దాటినా షకీనాబీ తన పనులు తాను చేసుకుంటూ ఉండేది. రజాకార్లు, స్వాతంత్ర్య ఉద్యమం తదితరాలను గుర్తు చేసుకుంటూ ఉండేదని బంధువులు తెలిపారు. నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురైన ఆమె శుక్రవారం మృతి చెందినట్లు చెప్పారు.

18 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


ఖిల్లాఘణపురం పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. వనపర్తి జిల్లా, ఖిల్లాఘణపురం మండలంలోని కమాలొద్దీన్‌పూర్ ఇసుక రీచ్ వద్ద శుక్రవారం ఈ సంఘటన జరిగింది. తహసీల్దార్ సుగుణ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా 21 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక సరఫరాకు అనుమతి మెసెజ్‌లు వచ్చాయి. ఈ మేరకు ట్రాక్టర్ డ్రైవర్లు ఇసుకను లోడ్ చేసుకొని తరలించి, మళ్లీ రీచ్‌కు చేరుకున్నారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ సుగుణ ఇసుక రీచ్‌ల వద్దకు వెళ్లి మెసేజ్‌లను తనిఖీ చేశారు. మధ్యాహ్నం ఒక ట్రాక్టర్‌కు మాత్రం అనుమతి మెసేజ్ ఉన్నట్లు గుర్తించారు. అనుమతులు లేకుండా, ఇసుక లోడ్‌తో ఉన్న 18 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే మధ్యాహ్నం 12 గంటలకు మరో ట్రిప్పునకు మెసేజ్ వచ్చిందని, రీచ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూ అధికారి అసిస్టెంట్ పీరప్ప ఆదేశాలతోనే ట్రాక్టర్లలో ఇసుకను నింపుకున్నట్లు ట్రాక్టర్ డ్రైవర్లు తెలిపారు. ఈ విషయంపై ఎస్‌ఐ సురేశ్ గౌడ్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా అనుమతి లేకుండా ఇసుకను తరలించడానికి సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లపై తహసీల్దార్ సుగుణ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేస్తామని చెప్పారు.

గడ్డివాములు దగ్ధం


మంటల్లో కాలిపోతున్న గడ్డివాములు

మక్తల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సామన్‌పల్లి గ్రామంలో మూడు గడ్డివాములకు నిప్పంటుకున్న ఘటనలో రూ.50 వేల నష్టం జరిగినట్లు బాధిత రైతులు తెలిపారు. గ్రామానికి చెందిన మహ్మద్‌మౌలాలీ, కలాల్ నరేందర్‌గౌడ్‌లు గ్రామ సమీపంలోని చెరువు వద్ద పశుగ్రాసం(గడ్డి) నిల్వ చేశారు. మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు గడ్డివాములకు నిప్పంటుకొంది. అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలు ఆర్పివేసినా అప్పటికే మంటల్లో గడ్డివాములు కాలిపోయాయి. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని బాధితులు కోరారు.

అత్యాచారం కేసులో యువకుడి రిమాండ్

కోస్గి రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : బాలికపై అత్యాచారం కేసులో ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సైదులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా, కోస్గి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలికను వికారాబాద్ జిల్లా దోమ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన రమేశ్ అనే యువకుడు అపహరించి, అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు శుక్రవారం కోస్గి కోర్టులో హాజరు పరిచారు. అతడికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఐ తెలిపారు.

రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీ

» రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు


సోలీపూర్ మిల్లులో మర ఆడించిన బియ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, ఖిల్లాఘణపురం మండలం, సోలీపూర్ గ్రామంలోని సింధు ట్రేడర్స్ రైస్ మిల్లును శుక్రవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు దించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుంచి పంపించిన ధాన్యానికి సంబంధించి, ట్రక్ షీట్‌పై సంతకం చేసి పంపించాలన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సకాలంలో ఎఫ్ సీఐకి పంపించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం అన్‌లోడింగ్‌ను వేగవంతం చేయాలని సూచించారు. అకారణంగా ధాన్యంలో తరుగు తీయొద్దన్నారు. అనంతరం మిల్లింగ్ చేస్తున్న బియ్యాన్ని పరిశీలించారు.

జిల్లా కేంద్రంలో తనిఖీలు

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశం మేరకు బస్టాండ్, పరిసరాలు, పార్కింగ్ ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని ఏఆర్ ఫోర్స్ విభాగం, డాగ్‌స్క్వాడ్, బీడీ టీమ్ అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

పేట యార్డుకు పోటెత్తిన ధాన్యం


మార్కెట్ యార్డులో వరి కుప్పలు


నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం బస్తాలు

» రెండు రోజుల్లో 15 వేల బస్తాలు
» నేడు ధాన్యం టెండర్లు రద్దు
» మార్కెట్‌కు ధాన్యం తేవొద్దు
» రైతులకు అధికారుల సూచన


పేట యార్డులో రైతులతో మాట్లాడుతున్న కార్యదర్శి భారతి

నారాయణపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యం పోటెత్తింది. పరిసర గ్రామాల నుంచి రైతులు శుక్రవారం ఒక్క రోజే మార్కెట్‌కు తొమ్మిది వేల బస్తాల ధాన్యాన్ని తీసుకొచ్చారు. ముందు రోజు గురువారం ఆరు వేల బస్తాల ధాన్యం వచ్చింది. కానీ ఓ హమాలీ మృతి చెందడంతో టెండర్లు వేయకపోవడంతో క్రయ విక్రయాలు జరుగలేదు. దీంతో రెండు రోజుల్లో వచ్చిన మొత్తం 15 వేల ధాన్యం (9 వేల క్వింటాళ్లు) బస్తాలు మార్కెట్లో నిల్వ ఉండిపోయాయి. దీంతో శుక్రవారం ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలు, బస్తాలే కనిపించాయి. మధ్యాహ్నం వరకు టెండర్లు, ఆ తర్వాత ధాన్యాన్ని తూకం వేశారు.

హంస రకం 250 క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు గరిష్ఠం రూ. 1,756, కనిష్ఠం రూ. 1,525 ధర పలికింది. సోనా రకం 4,820 క్వింటాళ్లు విక్రయానికి రాగా, గరిష్ఠం రూ. 2,220, కనిష్ఠం రూ. 1,350 ధర పలికింది. ధాన్యాన్ని శనివారం తరలించాలని మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి, కార్యదర్శి భారతి, సూపర్‌వైజర్ లక్ష్మణ్‌లు ఖరీదుదారులకు సూచించారు. అయితే ఎండలు అధికంగా ఉండటంతో తూకాల సమయంలో హమాలీలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదు. యార్డులో నిండిపోయిన ధాన్యాన్ని శని, ఆదివారాల్లో పూర్తి స్థాయిలో తరలించేలా ఖరీదుదారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో శనివారం టెండర్ల ప్రక్రియను నిర్వహించడం లేదని, మార్కెట్ యార్డ్‌కు ధాన్యం తీసుకురావొద్దని మార్కెట్ పాలకవర్గం, అధికార యంత్రాంగం రైతులకు సూచించారు. సోమవారం యథావిధిగా క్రయవిక్రయాలు కొనసాగుతాయని తెలిపారు.

భయపెడుతున్న అకాల వర్షాలు

కొన్ని రోజులుగా అకాల వర్షాలు అన్నదాతలను భయపెడుతున్నాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండలు మండుతున్నాయి. సాయంత్రం కాగానే వాతావరణం ఒక్క సారిగా మేఘావృతమై ఈదురు గాలులతో వర్షం పడుతోంది. దీంతో రైతులు వరి కోతలు పూర్తి కాగానే కల్లాల నుంచే ధాన్యాన్ని నేరుగా మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. మరికొందరు రైతులు తమ పొలాల్లోని కల్లాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. వాతావరణం మారి వర్ష సూచనలు కనిపించగానే ధాన్యంపై కవర్లు కప్పి కాపాడుకొని ఆరిన తర్వాత మార్కెట్‌కు తీసుకొస్తున్నారు.

ఉద్యమాలతోనే ఉద్యోగ భద్రత

» పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి


కాంట్రాక్టు అధ్యాపకుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి, మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి

పాలమూరు యూనివర్సిటీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ఉద్యమాలతోనే ఉద్యోగ భద్రత సాధ్యమని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విద్యావ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన, స్పష్టత వచ్చే వరకు ఉద్యమాన్ని కొన సాగించాలని సూచించారు. అధ్యాపకులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలను తొలగిస్తామనడం సరైన నిర్ణయం కాదన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎస్‌జీటీలపై చర్యలకు రంగం సిద్ధం

» వారికి మరో మారు నోటీసులు
» 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



మహబూబ్‌నగర్ పట్టణంలోని డీఈవో కార్యాలయం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్‌జీటీ)లపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో గత సంవత్సరం బదిలీల సందర్భంగా భార్యాభర్తలైన ఉపాధ్యాయులు, భార్య లేదా భర్త ఇతర శాఖలో ఉద్యోగిగా ఉన్న వారు కొందరు విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా సమాచారం ఇచ్చి హెచ్‌ఆర్‌ఏ ప్లేసులు తీసుకున్నారు. వారికి గత ఏడాది అక్టోబరు 25న నోటీసులు ఇచ్చి, వివరణ ఇవ్వాలని కోరుతూ ఆయా మండలాల విద్యాశాఖ అధికారులతో ఆదేశాలు జారీ చేశారు. అయితే అప్పట్లో డీఈవో రవీందర్ ఏసీబీకి పట్టుబడటంతో నోటీసులు మరుగున పడ్డాయి. తాజాగా జీహెచ్‌ఎంల స్పౌజ్ పాయింట్లు దుర్వినియోగానికి సంబంధించి, మరో మారు ఆర్‌జేడీ నుంచి నోటీసులు వచ్చాయి. దీంతో వారిపై చర్యలకు ఫైల్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో 'జీహెచ్‌ఎంలకు మరో మారు నోటీసులు' శీర్షికన 'ఎస్‌జీటీలపై చర్యలు ఎందుకు తీసుకోరు..?' అని 'ఆంధ్రజ్యోతి' శుక్రవారం కథనాన్ని ప్రచురించింది. దీంతో స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేసిన ఎస్‌జీటీలకు సంబంధించిన ఫైల్‌ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారులు బయటకు తీశారు. అందులో ఉన్న ఏడుగురు ఎస్‌జీటీలకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. వారి వివరాలను డీఈవో ప్రవీణ్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించారు. ఏడుగురు ఎస్‌జీటీలకు మరో మారు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

వక్ఫ్‌బోర్డు చట్ట సవరణతో పేద ముస్లింలకు లబ్ధి

» దఫాలుగా జరిగే ఎన్నికలు అభివృద్ధికి ఆటంకం
» మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
» వన్ నేషన్-వన్ ఎలక్షన్, వక్ఫ్ చట్ట సవరణలపై సదస్సు


జడ్చర్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

జడ్చర్ల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : వక్ఫ్ బోర్డు చట్ట సవరణతో పేద ముస్లింలకు లబ్ధి చేకూరుతుందని మహబూబ్‌నగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్, వక్ఫ్ చట్ట సవరణ'లపై మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన మేధావుల సదస్సులో ఆమె మాట్లాడారు. వక్ఫ్‌బోర్డుకు దేశ వ్యాప్తంగా 8 లక్షల ఎకరాలకుపైగా ఆస్తులున్నాయని తెలిపారు. వాటి విలువ రూ.10 లక్షల కోట్లకు పైగా ఉంటుందంటూ 2018లో వక్ఫ్ కేంద్ర కమిటీ వెల్లడించిందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులున్నా నిరుపేద ముస్లింలకు లబ్ధి చేకూరడం లేదన్నారు. నిరుపేద ముస్లింలకు లబ్ధి చేకూర్చేందుకే సవరణ అంశంపై ఉభయ సభల్లో రెండు రోజుల పాటు చర్చలు సాగాయని తెలిపారు. అన్ని పార్టీల నాయకులు చర్చలో పాల్గొన్న తర్వాతే ఆమోదం పొందిందని వివరించారు. కానీ కొందరు వక్ఫ్ చట్ట సవరణ అంశంపై దుష్ప్రచారం చేస్తున్నారని, వారికి కాంగ్రెస్ పార్టీ తోడయ్యిందని విమర్శించారు. 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' అనేది తాజాగా తీసుకువచ్చిన అంశం కాదని, ఎప్పటి నుంచో ఉందన్నారు. దఫదఫాలుగా ఎన్నికలు జరగడం వల్ల దేశ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వీహెచ్‌పీ నాయకుడు జగ్‌పాల్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు నయీమొద్దీన్, ఉమ్మెంతల మహేశ్వర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యుడు ప్రకాశ్ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యుడు డాక్టర్ రాంరెడ్డి, బీజేపీ నాయకులు సీతారాంఝావర్, ఎంబీ బాలకృష్ణ, రాపోతుల శ్రీనివాస్‌గౌడ్, అమర్‌నాథ్‌గౌడ్, సాహితీరెడ్డి, ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్, ముచ్చర్ల కృష్ణయ్య, బుక్క నవీన్, గౌరి, శ్రీనాథ్‌లతో పాటు వివిధ రంగాలకు చెందిన మేధావులు సదస్సులో పాల్గొన్నారు.

పాకిస్థాన్ మూల్యం చెల్లించుకోకతప్పదు

పహల్గాం ఉగ్రదాడికి పాకిస్థాన్ మూల్యం చెల్లించుకోక తప్పదని మహబూబ్‌నగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హెచ్చరించారు. పర్యాటకులపై దాడి చేసి హతమార్చడం హేయమైన చర్య అని అన్నారు.

అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు

» శాంతిభద్రతల పరిరక్షణకు 'కమ్యూనిటీ కాంటాక్టు'
» డీఎస్పీ వెంకటేశ్వరరావు


కాలనీవాసులతో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు


తనిఖీలు చేస్తున్న పోలీసులు

వనపర్తి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో శుక్రవారం తెల్లవారుజామున కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్పి రావుల గిరిధర్ ఆదేశం మేరకు 70 మంది పోలీసు సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల గుర్తింపు కార్డులను పరిశీలించి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 24 వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లను అద్దెకు ఇచ్చేటప్పుడు వచ్చిన వారి పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. గంజాయి తయారీ, వినియోగం, రేషన్ బియ్యం అక్రమ రవాణా తదితరాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలుంటాయని చెప్పారు. పిల్లలు ఒంటరిగా ఈతకు వెళ్లకూడదని, తల్లిదండ్రులు దగ్గరుండి వారికి నేర్పించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, సీఐ కృష్ణ, ఎస్‌ఐ హరి ప్రసాద్, రూరల్ ఎస్‌ఐ జలంధర్ రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తే క్రిమినల్ కేసులు

» వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కేవీఎన్ రెడ్డి


క్రిమిసంహారక మందు వినియోగంతో ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కేవీఎన్ రెడ్డి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : రైతులను మోసగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కేవీఎన్ రెడ్డి హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ మండలం, చందుబట్ల, నర్సాయపల్లి గ్రామాలకు చెందిన రైతులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పంట చేతికొచ్చే సమయంలో ఒక కంపెనీకి చెందిన క్రిమి సంహారక మందును పిచికారీ చేశారు. దీంతో ఐదు రోజుల్లో పంట మొత్తం నాశనమైంది. చివరకు గడ్డి తప్ప ఏమీ మిగల్లేదు. దీంతో వారిద్దరూ వ్యవసాయ కమిషన్‌ను ఆశ్రయించారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆదేశం మేరకు డైరెక్టర్ కేవీఎన్ రెడ్డి శుక్రవారం చందుబట్ల గ్రామానికి వచ్చారు. పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించామని, వ్యవసాయ శాఖ జేడీ చంద్రశేఖర్, ఏడీ పూర్ణచందర్‌తో పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకున్నట్లు తెలిపారు. సంబంధిత ఫర్టిలైజర్ షాపులో రైతులకు ఇచ్చిన క్రిమిసంహారక మందుకు సంబంధించిన లాట్‌ను సీజ్ చేయించామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ములుగు, భూత్పూర్ తదితర ప్రాంతాల్లో నకిలీ విత్తనాలకు సంబంధించి నమోదైన కేసులపై సీరియస్‌గా స్పందిస్తున్నామన్నారు. చందుబట్ల రైతులకు న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ బండారు శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, నాగిరెడ్డి ఉన్నారు.

నేడు ధ్రువపత్రాల పరిశీలన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఎంపికైన వారి ధ్రువపత్రాలను ఈనెల 26న పరిశీలించనున్నట్లు ఉపసంచాలకులు కె.సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జోన్ పరిధిలో ఎంపికైన వారందరూ ఉదయం 10 గంటలకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయానికి రావాలని సూచించారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, గెజిటెడ్ అధికారితో సంతకం చేయించిన మూడు జతల జిరాక్స్ కాపీలు, మూడు ఫొటోలను తీసుకురావాలని కోరారు.

సదా మీ సేవలో..



అచిరకాలంలోనే ఆశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి

గద్వాల జిల్లా : 9985404383
మహబూబ్‌నగర్ జిల్లా: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా : 8374394441
నారాయణపేట జిల్లా : 9985456557
వనపర్తి జిల్లా : 9010937550

పత్రిక పంపిణీలో ఏవైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411170

న్యూస్ బాక్స్

రేపు పెన్షనర్స్ యూనియన్ ఎన్నికలు

పాలమూరు, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ది తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం.సాయిలుగౌడ్, కె.బాలకిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో సభ్యులు పాల్గొనాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జడ్చర్ల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గౌరిశంకర్‌కాలనీలో బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తల్లి సుదేష్నమ్మ గురువారం సాయంత్రం మృతిచెందింది. ఈ సందర్భంగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని మాజీమంత్రి సి.లక్ష్మారెడ్డి పరామర్శించారు. కోడ్గల్‌యాదయ్య, ప్రణీల్‌చందర్, రఘుపతిరెడ్డి, ప్రభాకర్‌గౌడ్ ఉన్నారు.

నేత్రదానం చేసిన రిటైర్డ్ హెచ్‌ఎం


నారాయణరెడ్డి (ఫైల్)

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మరణానంతరం ఇద్దరికి చూపు అందించిన రిటైర్డ్ హెచ్‌ఎం నారాయణరెడ్డి ఆదర్శంగా నిలిచారు. మహబూబ్‌నగర్‌రూరల్ మండలంలోని బొక్కలోనిపల్లి గ్రామానికి చెందిన ఈయన అనారోగ్య కారణంతో శుక్రవారం మృతి చెందారు. తన మరణానంతరం నేత్రాలు దానం చేయాలని చివరి కోరిక మేరకు కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్‌కు సమాచారం అందించారు. ఈమేరకు ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి హైదరాబాద్‌కు చెందిన టెక్నీషియన్ మృతుడి ఇంటికి వచ్చి కార్నియాను సేకరించారు. భార్య వెంకటమ్మ, కుమార్తె కృష్ణకుమారి, ధ్రువీకరణ పత్రం అందజేశారు.

'ఫుడ్‌సేఫ్టీ అధికారులమని కాల్ చేస్తే స్పందించొద్దు'

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవల సైబర్ క్రైమ్‌లు పెరిగిన నేపథ్యంలో 7780333488 నంబర్ నుంచి కొందరు తాము ఫుడ్ సేఫ్టీ అధికారులము, ఇతర అధికారులమని ఫోన్ చేసి డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తే స్పందించవద్దని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ నంబర్ నుంచి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలా ఎవరైనా చేస్తే మోసపోవద్దని తెలిపారు. తమ శాఖ నుంచి ఎవరూ కాల్స్ చేయరని, జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహనతో ఉండాలని కోరారు.

అవగాహన సదస్సు ఏర్పాట్ల పరిశీలన

చిన్నచింతకుంట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు త్వరలో మండల కేంద్రంలోని ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నారు. శుక్రవారం కలెక్టర్ విజయేందిరబోయి, జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే రైతులకు స్థలం అనువుగా ఉంటుందా, ఎంత మందికి ఇక్కడ ఏర్పాట్లు చేయాల్సి ఉందనే వివరాలను మండలంలోని ఆయా శాఖలకు చెందిన అధికారులను అడిగి తెలుసుకున్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

జడ్చర్ల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) హజ్ యాత్రకు వెళ్లనున్న వారికి శుక్రవారం పట్టణంలోని నిమ్మబావిగడ్డ మదీనా మసీదులో ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన అబ్దుల్‌హదీ, ఫరీద్, సుల్తాన్, నసీర్, ముస్తాఖ్, మౌలానాసుభాని, ఆసిఫ్, అజ్రాన్, ఇమాం, సయ్యదమోయిన్‌లు ఈ నెల చివరి వారంలో హజ్‌యాత్రకు వెళ్లనున్నారు. మొయిజొద్దీన్, అబ్దుల్‌రషీద్, మహ్మద్‌గౌస్, అజహర్, ఖయ్యూం, సలీం పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ అర్బన్: హజ్‌యాత్రకు వెళుతున్న 50 మందిని శుక్రవారం జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. మౌలానా సమీర్ అహ్మద్ మాట్లాడుతూ.. హజ్‌యాత్రకు అవకాశం రావటం అదృష్టమన్నారు. మక్కా, మదీనలో దేశ సంక్షేమం కోసం ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో మహ్మద్‌జకీ, రహెమాన్, అమీనుద్దీన్‌ఖాద్రీ, సమద్‌ఖాన్, సుల్తాన్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు

బాలానగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దాయపల్లి జాతీయ రాహదారిపై ఈనెల 24న కారు, టిప్పర్ ఢీకొని నంద్యాల పట్టణానికి చెందిన గజ్జల సుదీర్ కుమార్‌రెడ్డి ఇర్షాద్‌బాషా తీవ్రంగా గాయపడ్డారు. సుదీర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు శుక్రవారం టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లెనిన్ తెలిపారు.

విద్యార్థిపై దాడి

నవాబ్‌పేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థిపై వార్డెన్ దాడి చేసిన ఘటన వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో చోటు చేసుకుంది. 6వ తరగతి చదువుతున్న విద్యార్థిపై ఈనెల 18న వార్డెన్ బాలచందర్‌నాయక్ దాడి చేయడంతో కుడి చేయి పని చేయడం లేదని తండ్రి భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విక్రం తెలిపారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ కార్యకర్తలు


పాకిస్థాన్ ప్రధాని, జనరల్ చిత్రపటాలను దహనం చేస్తున్న ముస్లింలు

ఉగ్రవాదుల దాడి అమానుషం

» జిల్లా వ్యాప్తంగా నిరసనలు

మహబూబ్‌నగర్ న్యూటౌన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి అన్నారు. దాడిని నిరసస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. మారణకాండను ప్రతీ ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

మహబూబ్‌నగర్ అర్బన్: పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా యువత, ప్రజా ప్రతినిధులు, నాయకులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. శుక్రవారం నమాజ్ అనంతరం జిల్లా కేంద్రంలోని జామియా మసీదు ఆవరణలో మిల్లీమహాజ్, ముస్లిం సంఘాల ప్రతినిధులు, మతపెద్దలు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పాకిస్థాన్ ప్రధాని షరీఫ్, జనరల్ ఆసిమ్ మునీర్ చిత్రపటాలను దహనం చేశారు. పలువురు మాట్లాడుతూ ఉగ్రమూకలకు తగిన గుణపాఠం నేర్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మానవత్వంపై దాడి

పాలమూరు: పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై చేసిన దాడిగా సామాజికవేత్త ఎండీ హనీఫ్ అహ్మద్ తెలిపారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు, మతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే వారితో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.


మహమ్మదాబాద్‌లో జాతీయ జెండాలతో యువకులు

మిడ్జిల్: మండల కేంద్రంలోని మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మౌన ప్రదర్శన నిర్వహించారు. అంతకు ముందు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. జహంగీర్, నాయకులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా భారీ ర్యాలీ

మహమ్మదాబాద్: మండల కేంద్రంలో భారతీయ ఏక్తా ర్యాలీ నిర్వహించారు. కులమతాలకు అతీతంగా పలువురు యువకులు, పెద్దలు పాల్గొని నినాదాలు చేశారు. ర్యాలీలో శాంతిరంగ్యా, నర్సింహ, కుర్వ కృష్ణ, ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి, రహీం, ఇంతియాజ్, తిరుపతి, ఖాదర్, జుబేర్ తదిత రులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ టౌన్: వీరశైవ లింగాయత్- లింగబలిజ ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ కొనసాగింది.

మూసాపేట: మండల కేంద్రంలో అఖిల పక్షం నాయకులు, యువకుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేశారు. గాంధీ చౌక్ నుంచి బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అడ్డాకుల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బస్టాండ్ ఆవరణలో కొవ్వొత్తులను వెలిగించారు.

జడ్చర్ల: జడ్చర్లలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జడ్చర్ల డాక్టర్స్ అసోసియేషన్, లయన్స్‌క్లబ్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మృతిచెందిన వారి ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు.

కోయిలకొండ: మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో ముస్లింలు కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు.

హన్వాడ: మండల కేంద్రంలో ఉగ్రదాడికి నిరసనగా అన్ని పార్టీల నాయకులు, యువకులు నిరసన ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళి అర్పించారు.


జడ్చర్లలో నివాళి అర్పిస్తున్న డాక్టర్స్ అసోసియేషన్, లయన్స్‌క్లబ్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్ సభ్యులు


కోయిలకొండలో కొవ్వొత్తులతో మృతులకు నివాళి అర్పిస్తున్న ముస్లిం యువకులు

ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

» ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్ పరిధిలో ఎన్నడూలేని విధంగా పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అన్ని వార్డులకు రూ.కోట్లల్లో నిధులు మంజూరుకాగా ఇప్పుడు కాలనీ రహదారులకు కళ వచ్చిందన్నారు. శుక్రవారం నగరంలోని 35, 36, 45, 47, 48, 49 వార్డులలో రూ.2.89 కోట్లకు సంబంధించిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది వరకు కాలనీలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఎక్కడికెళ్లినా రోడ్లు, మురుగుకాలువలు కావాలని ప్రజలనుంచి వినతులు వస్తున్నాయన్నారు. అందుకే కొన్ని వార్డులకు నిధులు కేటాయించి పనులు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ పెద్దఎత్తున అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్, నాయకులు ఎన్పీ వెంక టేశ్, సాయిబాబ, చిన్నపాష, రషీద్, లక్ష్మణ్‌నా యక్, హనుమంతు, సాదత్ పాల్గొన్నారు.

వినోదాత్మక విజ్ఞాన శిబిరం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : విద్యా, సంస్కృతిక అంశాల్ని వినోదాత్మకంగా అందించేందుకు మే 3 నుంచి సుద్దాల హనుమంతు సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డి, బెక్కం జనార్దన్, కురుమూర్తి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుశృత వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల స మావేశంలో వారు మాట్లాడారు. పదేళ్లకు పైబ డిన బాలబాలికలకు స్పోకెన్ ఇంగ్లిష్, ఫండ మెంటల్ మ్యాథ్స్, చిత్రలేఖనం, క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బా లికల ప్రభుత్వ పాఠశాలలో మే 3న డీఈవో ప్రవీణ్‌కుమార్ శిబిరం ప్రారంభిస్తారని తెలిపారు.


మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి, బెక్కం జనార్దన్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై ఆరా

జడ్చర్ల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీలోని 14వ వార్డులో ఇందిరమ్మఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై శుక్రవారం చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి పరిశీలించారు. మునిసిపాలిటీకి 671 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, జనాభా నిష్పత్తి ప్రకారం వార్డులకు సైతం కనిష్ఠంగా 21, గరిష్ఠంగా 27 ఇళ్లు కేటాయించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,208 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంటి స్థలం లేనివారితో పాటు ప్రజాపాలన, వార్డులలో నిర్వహించిన సదస్సులలో సైతం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి రెండు వార్డులకు ఒక వార్డు ఆఫీసర్‌ను నియమించామని, వారి ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు. వార్డు ఆఫీసర్‌తో పాటు గజిటెడ్ ఆఫీసర్‌లుగా మునిసిపల్ ఏఈ గాయత్రి, హౌసింగ్ ఏఈ నరసింహరెడ్డిని నియమించినట్లు తెలిపారు. 14వ వార్డులో లబ్ధిదారుల ఎంపికపై పరిశీలన చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, మల్లికార్జున్, పద్మ, రామ్మోహన్‌రావు, ఎర్ర ఆనంద్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.


నవాబ్‌పేటలో లబ్ధిదారుల వివరాలను తెలుసుకుంటున్న నయాబ్ తహసీల్దార్ సువర్ణ

నవాబ్‌పేట: మండలంలో అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని యన్మనగండ్ల ప్రత్యేకాధికారి, నయాబ్ తహసీల్దార్ సువర్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని యన్మనగండ్లలో స్థానిక కాంగ్రెస్ నాయకులు హమీద్, సత్యనారాయణ గౌడ్, నీల్యానాయక్, రాంచంద్రయ్య, జమీరుద్దీన్ తదితరులతో కలిసి యన్మనగండ్ల, రుక్కంపల్లి, సీతమ్మతండా, తూర్పుతండాలో పర్యటించారు.

రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలి


టోల్‌ప్లాజా వద్ద వాహనాల పత్రాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్

మూసాపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించి, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అడ్డాకుల ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని శాఖాపూర్ ఎల్ అండ్‌టీ టోల్‌ప్లాజా వద్ద వాహనదారులకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, పర్మిట్ పత్రాలు పరిశీలించారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడుతున్న వారిని, హెల్మెట్ ధరించని వారిని గుర్తించి జరిమానా విధించారు. రాంగ్‌రూట్ ప్రయాణం అతి ప్రమాదమని, ర్యాష్ డ్రైవింగ్‌లకు పాల్పడవద్దని సూచించారు. తలకు తప్పకుండా హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.

కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలి

» డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైలం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగంలో కొత్త సంస్కరణల పేరుతో రాష్ట్రంలో పాఠశాలలను కుదించే ప్రయత్నాన్ని ప్రభుత్వం మానుకోవాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కామన్ స్కూల్ విద్యావిధానం అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో మూడు వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని, వాటిని బహుళ ఉపాధ్యాయ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, ప్రభాకర్, వామన్‌కుమార్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

'ఆరోపణలు తగవు'

మహమ్మదాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మహమ్మదాబాద్ కేజీబీవీ ఎస్‌వో, పీజీసీఆర్‌టీలు, సీఆర్టీలపై చేసిన ఆరోపణల్లో నిజం లేదని ఎస్‌వో లక్ష్మీబాయి, సీఆర్టీలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవతవకలు జరగడం లేదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, బోధన అందిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నాళ్లు కడుపు కట్టుకొని పనిచేయాలి?


ధర్నా చేస్తున్న ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు

» ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన

» కలెక్టరేట్ ఎదుట ధర్నా

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ డబ్బులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. ఎన్నాళ్లు కడుపు కట్టుకుని పనిచేయాలని ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలల తరబడి పనిచేసి పస్తులుండడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు నెలల తరబడి వేతనాలు రాకుంటే విధులు నిర్వహించేవారా అని ప్రశ్నించారు. పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ కూలీ డబ్బులు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు నెలవారి వేతనాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కిల్లె గోపాల్, నలవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ పేదలకు సొంత గ్రామంలోనే పని కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. పకడ్బందీగా అమలు చేయాల్సింది పోయి కూలీలకు డబ్బులు ఇవ్వకపోవడం ఏమిటని మండిపడ్డారు. అనంతరం డీఆర్‌డీవో నర్సింహులుకు, డీబీటీ మేనేజర్ లక్ష్మీనారాయణలకు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో కుర్మయ్య, నారాయణగౌడ్, జగన్, హన్మంతు, అంజన్న, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఐ యాక్ట్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

» జిల్లా న్యాయాధికారి బి.పాపిరెడ్డి


మాట్లాడుతున్న న్యాయాధికారి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కోర్టులలో పెద్దఎత్తున పెండింగ్‌లో ఉన్న ఎన్‌ఐ యాక్ట్ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని బ్యాంక్ అధికారులు, ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్‌కు జిల్లా న్యాయాధికారి బి.పాపిరెడ్డి సూచించారు. శుక్రవారం రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాకోర్టులో స్పెషల్ లోక్‌అదాలత్ నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్లు, ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్లు, స్టాక్ హోల్డర్స్, స్టాండింగ్ కౌన్సిల్‌తో సమావేశం నిర్వహించారు. ఎన్‌ఐ యాక్ట్‌లో ఉన్న కక్షిదారులందరికీ నోటీసులు పంపించి వారిని కేసులలో తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారసంస్థ కార్యదర్శి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

గన్నీబ్యాగులు అందించాలి

మహబూబ్‌నగర్ రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు సరిపడా గన్నీ బ్యాగులు ఇవ్వాలని శుక్రవారం మండలంలోని అప్పాయిపల్లి - రాయచూరు ప్రధాన రహదారిలో రైతులు రాస్తారోకో చేపట్టారు. రైతులు ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షాలకు తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉన్నామని, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ సుందర్‌రాజు తెలిపారు. రైతుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

పంచాయతీల తనిఖీ

మహమ్మదాబాద్/ గండీడ్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): గండీడ్, మహమ్మదాబాద్ మండలాల్లోని చెన్నాయిపల్లి తండా, నంచర్ల, చౌదర్‌పల్లి, పెద్దపల్లి గ్రామాల్లో కార్యదర్శుల పనితీరును అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం నర్సరీలను తనిఖీ చేశారు. తాగునీటి సరఫరాపై కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.

గండీడ్ మండలంలోని చెన్నయ్యపల్లి గ్రామ శివారులో ఉన్న పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తనిఖీ చేశారు. కార్యదర్శిని రెగ్యులర్ చేసే ప్రక్రియలో భాగంగా పరిశీలించారు. వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, పంచాయతీ నిర్వహణ తీరు తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవోలు దేవన్న, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలి

హన్వాడ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టంపల్లి గేట్ పంచాయతీలోని ఏషమోనికాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీ డీకే అరుణ ఇచ్చిన లేఖను శుక్రవారం బీజేపీ మండల నాయకులు కలెక్టరేట్ ఏవో శంకర్‌కు అందజేశారు. నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. రఘురాంగౌడ్, బాలగోపి, బాలు, రవీందర్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

జడ్చర్ల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ఆర్యవైశ్య ప్రొఫెషనల్ అండ్ అఫీషియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జడ్చర్ల, తిమ్మాజిపేట ఎంఈవోలు మంజులాదేవి, సత్యనారాయణశెట్టి తెలిపారు. పట్టణంలోని ఉదయ మెమోరియల్ హైస్కూల్‌లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, గుండ్లశ్రీనివాసులు, తిరుపతయ్య, సతీశ్‌కుమార్, వజ్రలింగం, శ్రీధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందేలా చూడాలి


బ్యాంకు అధికారులతో సమావేశమైన ప్రత్యేక అధికారి వేణుగోపాల్

భూత్పూర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రభాకర్‌చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బ్యాంకు అధికారులతో మాట్లాడారు. ఎంపికలో అర్హులైన వారిని గుర్తించి వారికి పథకం ద్వారా లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు. ప్రభుత్వం వారు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌చారి, బ్యాంకు మేనేజర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాజీవ్‌యువవికాసం పథకానికి సంబంధించి శుక్రవారం చిన్నచింతకుంట, ఉంద్యాల బ్యాంకర్లతో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా 1,973 దరఖాస్తులు రాగా, ఇందులో 1712 కార్యాలయానికి చేరుకున్నాయని ఎంపీడీవో తెలిపారు. నరసింహ, రాజు, ఎంపీవో అనిల్‌కుమార్, ఏపీఎం చారి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల జోలికెళ్లొద్దు


అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న ఏఎస్‌ఐ రాజేశ్వర్‌రావు

మూసాపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ఎవరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లి మోసపోవద్దని అడ్డాకుల ఏఎస్‌ఐ రాజేశ్వర్‌రావు అన్నారు. అడ్డాకుల బస్టాండ్ ఆవరణలో ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు మారిన సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్లు, కంప్యూటర్లను సాధనంగా చేసుకుని నేరపూరితమైన చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. ఎవరికైనా అనుమానం కలిగినా, మోసపోయిన వెంటనే పోలీసులకు 1930, 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జగదీశ్వర్, బాలకృష్ణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.